


శ్రీ భవాని పిక్చర్సు మానేజింగ్ పార్టనర్ :
కుదుకూరి సుబ్బారావుగారి పర్యవేక్షణమున తయారైనది.

# నటీ - నటులు

| | |
|---|---|
| చండిక | శ్రీమతి పి. కన్నాంబ |
| వీరపత్ని | ,, టి. లలితాదేవి |
| దేవి | ,, వై. రాజు |
| గిరిరాజు | శ్రీ వేమూరి గగ్గయ్య |
| ధీరమల్లు | ,, బళ్ళారి రాఘవాచారి |
| ప్రచండుడు | ,, పువ్వుల చంద్రమౌళీశ్వరరావుగారు |
| వీరమల్లు | ,, ఆరణి వెంకట సత్యనారాయణ |
| చంద్రమల్లు | ,, మునుకుట్ల వెంకటసత్యనారాయణ |
| రణమల్లు | ,, దాసరి లక్ష్మయ్య చౌదరి |
| విజయేంద్రుడు | మాష్టరు విశ్వం |
| రాజేంద్రుడు | ,, సుబ్బారావు |
| భోగమల్లు | ,, వత్సవాయి వెంకట సుబ్బరాజు |
| భగీరథుడు (విదూషకుడు) | శ్రీ జె. శేషగిరిరావు |
| గంగ ... | శ్రీమతి పువ్వుల అనసూయ |

— మరియు —

పువ్వుల రత్నమాల, దాసరి తిలకం, పువ్వుల హేమలత
కాల్వ సరసీరుహం, పువ్వుల స్వర్ణకుమారి, పసుపులేటి
రాజరత్నం, వి. అంజనీబాయి, కల్వకోలను శ్యమంతకమణి
ఆకోజు అనసూయ, చిటిమినేని రామరాజు.

మొదలగువారు.

1968

# కథా సంగ్రహము

చంద్రగిరి రాజ్యమును జయింపబోయిన భర్తయగు ప్రచండుని విజయాగమనమునకై భవానీదేవిని చండిక ప్రార్థించుచుండ, పురగిరి రాజ్యాధీశ్వరుడగు గిరిరాజు మధుపాన మత్తుడై ఒక పుణ్యాంగనను బలాత్కరించ వెంబడింపగా ఆమె భయభ్రాంతయై భవానీదేవి ఆలయమున శరణుజొచ్చును. చండిక ఆమెకు అభయమిచ్చి ఆ దురాగతుడు బావయగు గిరిరాజుగా నెరిగి అసహ్యించుకొనును. గిరిరాజు మరదలని సంకోచమైన లేక మోహావృష్టుల ఆమెపై పరగించి వెడలిపోయెను.

పురగిరి పట్టణమంతయు విజయోత్సవములతో కన్నుల పండువుగా నున్నది. విజయమునంది వచ్చిన వీరులను సన్మానించుటకు మహామంత్రియగు ధీరమల్లు దర్బారు యేర్పాటుచేసినాడు. ప్రచండుని రాజప్రతినిధిగా, రణమల్లును సర్వసైన్యాధిపతిగాను సత్కరించాడు.

చండిక స్వాతంత్ర్య ప్రియ. భర్తకు అనురక్త. భర్త విభవాభిలాషి. తనభర్త రాజు, తాను రాణిగా ప్రజారంజకముగ రాజ్యము పాలించుట ఆమె అభీష్టము. అవినీతిపరుడును, ప్రజాకంటకుడును అగు రాజునకు తన భర్త ప్రతినిధిగా నుండుటకు యిచ్చగింపదు. తన ఆశయ పూర్తికై రాజభక్తుడగు ధీరమల్లుపై రాజద్రోహచింతన మాపాదించి అన్నయగు గిరిరాజును చంపుటకు భర్తను పురికొల్పును. రాజవంశనిర్మూలమునకు వెరచి ప్రచండుడు యెట్టకేలకు ఇయ్యకొనును.

పట్టణమంతయు విజయోత్సవములతో మునిగి తేలుచుండును. దేవి నేటికోలున గిరిరాజు పూర్వాచారానుసారము కులదైవమగు చండికాదేవిని పూజించుటకుపోవును. ఇదే యదనని చండికా ప్రచండులు మారువేషములతో దేవాలయము ప్రవేశింతురు. చండిక ప్రేరణచేత ప్రచండుడు అన్నను చంప ఖడ్గమెత్తును. ఇంతలో రాజభక్తుడగు ధీరమల్లు సైనికులతో వచ్చి ప్రచండుని పట్టుకొనును. చండిక పారిపోవును. ప్రచండునకు యావజ్జీవ కారాగారశిక్ష విధింపబడినది.

వేటుపడిన పులి ఊరకొనునా? తన ప్రయత్నము భగ్నము చేసిన ధీరమల్లును నిర్మూలింపదలచెను. గిరిరాజును హతమార్చదలచెను. యువరాజగు విజయేంద్రునికూడా తన దురాశాపిశాచమునకు బలియీయదలచెను. ఈకుతంత్రములకు భర్త ఆవరోధము కావచ్చును. తన అభీష్టము సిద్ధించువరకు అతడు ఖైదిలో నుండుటయే లాభదాయక మనుకొనును. చెలికత్తెయగు గంగ ప్రోద్బలమున తన అనుపమ సౌందర్యమోహనాస్త్రము ప్రయోగించి అంగనాలోలుడగు గిరిరాజును వశపరచుకొనును. వ్రతమనుపేర పాతివ్రత్యమును నిలుపుకొనుచు తనయింట యేలనిబంటుగా అతని పాలించుచుండెను.

పతివ్రతా తిలకమగు దేవి భర్త అవినీతి సహింపజాలక అన్నపానాదుల మాని మంచముపట్టును. దేవి దుస్థితిగాంచి ధీరమల్లు గిరిరాజును తీసుకొని వచ్చుటకు చండిక గృహమునకుపోవును. చండిక మోహితుడగు గిరిరాజు మద్యపాన ప్రమత్తుడై మహామంత్రిని దేశబహిష్కార మొనరించి రాజ్య తంత్రమంతయు చండికాధీనము చేయును.

ధీరమల్లు విధి వైపరీత్యమునకు వెరచి సతీసుతులగు వీరపత్ని రాజేంద్రమల్లులతో రాజాజ్ఞమేరకు రాజ్యము వీడిపోవుటకు ముందు దేవి అనుమతి పొందవచ్చును. విచారభారయగు దేవి యువరాజగు విజయేంద్రుని విశ్వాసపాత్రులగు వీరపత్ని ధీరమల్లుల కర్పించును. ప్రాణములు ధారపోసియైనా రాజకుమారుని రక్షించి పురగిరి సింహాసనాధిష్టితుని చేతుమని ప్రతిజ్ఞచేసి వారు వెడలిపోదురు. విజయేంద్రుని చేజిక్కించుకొనుటకు దేవి మందిరమునకు చండికవచ్చును. చరమావస్థలోనున్న దేవి ప్రాణమువీడినది. ధీరమల్లు వీరపత్ని విజయేంద్రులు కానరారైరి. చండిక రణమల్లును పిలిపించి "ధీరమల్లు రాజద్రోహి విజయేంద్రుని యెత్తుకొనిపోవుచున్నాడు. అతని సింహాసనాధిష్టితుని చేయుభారము నీపై పడినది. నీరాజభక్తి ప్రకటించుటకు యిదే సమయము" అని బోధించి వశపరచుకొనినది. కొంత పరివారము వెంట రాగా చండికా రణమల్లులు ధీరమల్లును వెంబడించిరి.

చండిక పగపట్టిన త్రాచుపామని ధీరమల్లు యెరుగును. ప్రభుకుమారుని రక్షణమునకు ఆత్మవంశ బలిదానముకన్న వేరువిధము తోచలేదు. తన కుమారుడగు రాజేంద్రమల్లుకు యువరాజు దుస్తులు ధరింపజేసి వీరపత్ని వెంటనుంచి సాధ్యమైనంతవరకు చండికను నిలువరింపబోయెను. కన్నకొడుకు బలియగునని

తెలిసియు ప్రభుభక్తి పరాయణయగు వీరపత్ని వల్లెయనును. విజయేంద్రునికి రాజేంద్రమల్లు వేషము వేసి శ్రీనగరాభిముఖుడై ధీరమల్లు తీసుకొనిపోవును.

చండిక తన సైనికులను రెండుభాగములుగా విభజించి రణమల్లును కొందరు యోధులతో ఒకవైపునకు పంపి తక్కినవారితో తాను వేరొక వైపునకుపోవును. వీరపత్ని విజయేంద్ర వేషధారితో కంటపడినది. చండిక తనయోధులతో వీరపత్ని నెదుర్కొనినది. శక్తియున్నంతవరకు వారలతో పోరి వీరపత్ని భూమికొరగినది. తల్లి పడుటగాంచి యువరాజ వేషమున నున్న రాజేంద్రుడు క్రోధవివశుడై వచ్చి వారలతో పోరి ప్రభురుణముతీర్చి ప్రాణములంవీడును. తన్ను మోసగించెనుగదా యను అక్కసున కొన ఊపిరితో నున్న వీరపత్నిని గుఱ్ఱమునకు గట్టించి చండిక లాగుకొనిపోవుచుండును. మార్గమధ్యమండలి యేటిలో కట్టినతాడు తెగి వీరపత్ని కొట్టుకొని పోవును.

రణమల్లు, ధీరమల్లును వెంబడించుచుండును విజయేంద్రునితో ధీరమల్లు నదినిదాటి శ్రీ నగరరాజ్యము ప్రవేశించును. పిల్లవాని రాజేంద్రునిగా భావించి వెనుతిరిగిపోయి చండిక కీవార్త తెలుపును. నోటపడనున్న కండ జారిపోయిన బెబ్బులివలె వగచి యిరువురి సైనికులను శ్రీ నగరముపోయి విజయేంద్రుని తెచ్చు ఉపాయము ఆలోచింపుడని పంపి తాను రాజధానికి పోవును.

చండిక అభీష్టసిద్ధికి భవాని దేవిని ప్రార్థించుచుండగా మధుపాన మత్తుడై గిరిరాజు ఆమెను బలాత్కరించును. మాన సంరక్షణార్థము ఆమె ఆతనిని చంపును.

ధీరమల్లు శ్రీ నగరాధీశ్వరుడగు వీరమల్లునకు విజయేంద్రుని ఒప్పగించి తాను యోగివేషమున పురగిరి ప్రవేశించును. భూతభవిష్యత్ వర్తమానముల ఉన్నదున్నటుల చెప్పుచు ప్రజలకైవశము చేసుకొనుచుండును. ఆయన మహిమ విని చండిక అతని తన సన్నిధికి పిలిపించుకొనును. యోగి త్వరలో కార్యసిద్ధియగును. నీవురాణివి, నీభర్త రాజని చెప్పుచుండగా శ్రీనగరము పంపిన భటులువచ్చి అంతయుసిద్ధమైనదని చెప్పుదురు. యోగి మహాత్మ్యమునకు అచ్చెరువుపడి బలి సమర్పణ అతని సన్నిధానమందే జరుపుటకు తనకోరికయని చండిక ప్రార్థించును. యోగి అంగీకరించును.

తరువాత కథ వెండితెరపైచూడండి

# పాటలు - పద్యములు

(...)

## చండిక - భవాని ప్రార్థన

వందే భవానీ! ఆశ్రితపోషిణీ! అనంతరూప ధారిణీ!
జననీ! అసుర సంహారిణీ! పతిత జనోద్ధారిణీ!
హే! భర్గా! పరమపావనీ! రక్షమాం! రక్షమాం! రక్షమాం!

## పడవపాట - కోరస్

హై లేసా హైలై లేసా । హై లేసా హైలై లేసా ॥హై॥
సీతారాములు జయ చేసారు । గంగాయొడ్డున దిగియున్నారు
పడవా తెమ్మని కబురంపారు । పదరా । పదరా । పదరా ॥హై॥

## సైనికుల పాట - కోరస్

హిందుస్థాన్ హిందుస్థాన్ । మమ్ముగన్న తల్లి యీ హిందూస్థాన్
హిందుస్థాన్ హిందుస్థాన్ । మా ప్రియజన్మభూమి హిందూస్థాన్
వీరులభూమి మా హిందుస్థాన్ । ధీరులభూమి మా హిందూస్థాన్
ఎవరిదిరా యీ హిందూస్థాన్ । మనదేరా యీ హిందూస్థాన్
మనదేరా మనదేరా । మనదేరా యీ హిందూస్థాన్॥

## పురకాంతల - కోరస్

మన పురగిరికే జయమాయెనుగా
ఎంతో సుదినమె నేడు ఓ చెలి
మోదుమదికి మోదమాయె ఖేద మెల్ల బాసిపోయె ॥ఎంతో॥
యోధులుగా మన నాథులు చెలియా
స్వాగత మీయుదమా చెలియా
వీరులే కదుగూరులే భారత ధీరులే
ఆనందమే ఆనందమే ఆనందమే పరమానందమే
ఆటలునాడి పాటలుపాడి పండుగ సేయుదమా
నా ప్రియతనయా వీరవీరుడవై - సేయర భారతసేవ
నే వీరుడవై భారతవైరుల - ద్రుంపక యుందునె శాంతా॥

## దసరా - గీతము

చేయరా వేడుక । చేయరా వేడుక
నేడు నేడే రేపు రేపే । రేపటి సంగతి యేమోరా ॥చేయరా॥
ఆనందమే సుగతిరా ! ఆనందమే జగతిరా
ఆనందమే మోక్షమురా । ఆనందమే స్వర్గమురా
ఆనందహీనమైన బ్రతుకు । అంధకారమే రా ॥చేయరా॥

## చండిక - స్వాగత గీతము

ఆనందమాయె నహా యీ వేళ ॥ఆనంద॥
ఆనందమాయె నహా ఆహా ఆహా యీ వేళ ॥ఆనంద॥
అతిశయలీల హృదయము చాలా
తహతహలాడెనుగా యీ వేళా ॥ఆనంద॥
జగతిలోన వెతకిచూడ ప్రియుని సాటిగలదే
కన్యనైతిని వీరుని భార్యనై భాగ్యమనగనాదే ఈ వేళా ॥ఆనంద॥

## చండిక - స్వప్నగీతం

నేనే రాణినైతే
ఏలనె యీ ధర యేకఛాటిగా ॥నేనే॥
ఈ ప్రజలెల్లా యీ నిధులన్నీ - నావశమే యగుగా
నా ప్రియపతిని యీ పురగిరికి
నాథుని జేయుదుగా నే నాథుని జేయుదుగా
కోరిక లీడేరగా నేటికి నా
కోరిక లీడేరగా నేటికి ॥నేనే॥

## రాజేంద్రుని పద్యము - రాగం - భూప్ కల్యాణి

గీ॥ ప్రభువు ఉప్పు పులుసువల్ల పెంపయినట్టి
తనువు, ధనమ్ము, జీవితమ్ము, వారి
సేవ నర్పణమ్ము సేయుటే సేవకు ధర్మ
మదియొనర్ప, తగునె, పాగడ॥

## దేవి - వీరపత్నుల రణగీతిక

రణభేరీ అదిగో మోగెనురా ఓ భారతవీరా
విరోధుల సేనలు మూగెనురా ఓ భారతవీరా ॥రణభేరి॥
బిరబిర మా కవచముదాల్చి పరుగిడమా అనికిమాతా
సెలవా మాకు ప్రియమాతా నీ సెలవామాకు ॥రణభేరి॥
అసువుల పై ఆశలుదోసి వీరశంఖమే పూరణజేసి
రణభూమికి పరుగిడరా వేగ ఓ భారతవీరా ॥రణభేరి॥

## చండిక - ప్రేమగీతిక

ఏమే ఓకోకిల ఏమో పాడెదవు
ఎవరే నేర్పినది యీయాట యీపాట ॥ఏమే॥
మాటికి మాటికి
ఏటికె యీ యాట ఏటికె యీ పాట ॥ఏమే॥
తెలియునులే తెలియునులే
దాచిన దాగునా నీ మదిలో ప్రేమ
దాచకుమా ప్రేమా
దాచకుమా ప్రేమా ॥ఏమే॥

## వీరపత్ని - పాట

పతిప్రేమకు దూరమైన పడతిశోభ
అడవి గాచిన వెన్నెల పతిచరణసేవ
భాగ్యములేని పడతి బ్రతుకే వృధా! వృధా!! వృధా!!!

## రాజేంద్రుని పద్యము - రాగం - కన్నడ

గీ॥ ఎవరి కూడుకుడిచి యెవరి గుడ్డను గట్టి
ఈ శరీర మెదిగె యింతకింత
అట్టివాని కూర్మి పట్టికె యీ మేను
బలియొసంగ వెనుక బడుదునమ్మ!

## విజయేంద్రుని పద్యము – శ్రీరాగము

సీ॥ రాచపుట్టువునకు రణమందు మృతికన్న
భాగ్యమేమి అట్టి భాగ్యమొదవ
బెదరిపరవనమ్మ పెన్నిధిచేరరా
శోకమంచువార బేలనమ్మ

## ప్రజల తిరుగుబాటు – సాంగ్

ఎదురులేదు ప్రజలశక్తి । కెదురులేదురా ॥ఎదురు॥
భయము మదిని విడువరా । కదనమునకు నడువరా
రాజునేమి చేసితివని । చండిక నిక నడుగరా
కన్నుమిన్ను తెలియలేని । కఠినురాలు చండిక
ఆశయే స్వరూపమంది । అవతరించె చండిక
పాపమెల్ల ఒక్కచోట । రూపుగొన్న చండిక
మనసు విషము మాటతీపి । మాయలాడి చండిక
భయమువీడి నయముతోడ । ఆమెనడిగి చూడరా
అదురుబెదురులేక యింక । ఎదురు తిరుగరా॥

## చండిక పద్యము – రాగం మోహన

ఉ. మ్రొక్కులు మ్రొక్కువారలకు ముంగిటి పెన్నిధివోలె కోర్కెలన్
గ్రక్కున తీర్తువన్న నుడికారము దబ్బరకాకయుండ నా
చిక్కులడంచి రాజుసుతుడు చిక్కెడునట్లు ననుగ్రహింపుమా
నిక్కపుభక్తి నీకతని నెత్తుర వారగబోతు నమ్మరో

## వీరపత్ని – ప్రబోధగీతం

మేలుకోరా సోదరా మేలుకో నిదుర నాభరత సోదరా ॥మేలుకో॥
చండఘోరమౌ చీకటి చల్లచల్లగా జారెరా
మేలుకోరా నిదురా మేలుకో నిదుర నాభరత సోదరా ॥మేలుకో॥
ప్రజలశక్తి పెద్దవెలుగై ప్రతిదిశ పాకెరా
వేగలేరా నిదుర లేవర నిదుర నాభరత సోదరా ॥లేవర॥
నాభరత సోదరా...

## బుర్రపాట

రామరామ శ్రీరామారామా, రామారఘురామ తందానతాన
పురగిరి రాజులు పూతచరిత్రులు పౌరుష సింహములూ
పరాయిరాజుల పారదోలినది వారల పౌరుషమూ
పరరాజ్యములను పాలించింది వారల పౌరుషమూ
ప్రజారంజనము ప్రభుధర్మంబని పాలించారండీ
ప్రజలందరిని కన్న బిడ్డలటు పరికించారండీ
పురగిరిరాజుల పూర్వచరిత్రము పుణ్యులార వినుడీ
విని మీశక్తిని రాజభక్తిని వెల్లడి చేయండి
అట్టి పుణ్యవంశమందు
గిరిరాజనగా ప్రచండుడనగా యిరువురు సోదరులు
పరరాజులకూ పక్కబల్లెమూ ప్రచండమహారాజూ
గిరిరాజన్నకు పరమభక్తుడూ ప్రచండమహారాజూ
స్వార్థరూపమే చండిక యుండీ ప్రచండు భార్యండీ
రాజుకమ్మనీ రాజ్యమేలమని రవరవ పెంచిందీ
రాజ్యకాంక్షచే రాజును రాణిని ప్రాణముతీసిందీ
భ్రాంతిని గొల్పి భయమున నిల్పి బానిసలుగ జేసి
ప్రబల బలముతో ప్రజలను పశులుగ పరిపాలింపంగా
రాజభక్తి పరాయణులగు ప్రజలిది గ్రహించి యేలాగు
పురికొల్పుకుంటున్నారయా అంటే—
స్వామిద్రోహము స్వార్థపరత్వము సమయించాలండీ
స్వరాజభక్తీ స్వరాజరక్తీ ప్రకటించాలండీ
ప్రభుదౌర్జన్యము పరిగిడిపోదే ప్రజలొక్కటి ఐతే
పారతంత్ర్యము తెరిచూపునే ప్రజలేకంబైతే
పరమపవిత్రము పరమచ్ఛేద్యము ప్రజాశక్తి యుండి
రాజ్యము రాణువు రాజులు తృణములు ప్రజాశక్తి ముందు
ప్రచండ చండిక ప్రచండ చండిక పరాజితంబగును
కత్తులు కటార్లు గైకొని చండిక కసిమసంగరండి
విజయమొందఁడు మీ విభుడని ప్రభుడని విక్రమింపరండి
చండిక భటులు చటుల శస్త్రములతో

## చండిక - రణగీతము

పరుగిడరా పరుగిడరా । పరుగిడు రణభూమికి ॥పరు॥
శిరములుపోయే భూమికి । శిరములుపోయే భూమికి ॥పరు॥
కరుణమాపెడరా కత్తి నిదూయరా । శత్రువుల వేచి నెత్తుర దాంచి
మత్తిలి నృత్యము సేయరా ॥పరు॥

## విదూషకుడు గంగ - కామిక్ పాట

ఉద్యోగం ఉద్యోగం అంటే పూరికె వస్తుందా ॥ఉ॥
మట్టిలో చేసిన । పట్టి తలకాయనీది
పొట్టలో సినగాని । ఒట్టేసుమి అక్షరముంటే
నీకా వుద్యోగం । ఆహా! నీకా వుద్యోగం ,
ఆహాహాహాహా । ఓహోహోహో...
ఉద్యోగం ఉద్యోగం అంటే పూరికె వస్తుందా
పౌరోహితునకు బానెడు బియ్యం
పారావానికి పిశె పుగాసు
శ్రేష్ఠ జవానుకు ముష్ఠిఖర్చం
ఇన్ని యేడుపు లేదవకుండ
వుద్యోగం వుద్యోగం అంటే పూరికె వస్తుందా॥

---

మనవి:- ఇందలి పాటలుగాని, పద్యములుగాని, భవానీ పిక్చర్సువారి అనుమతిలేనిదే సినీమాలలోగాని, నాటక ప్రదర్శనములలోగాని పాడరాదు. రికార్డులలో ఈయరాదు. ప్రింటింగు చేయరాదు. ఇందుకు అతిక్రమించినవారలు మా నష్టములకు బాధ్యులు కాగలరు.

విడుదలకు సిద్ధముగాయున్నవి.

తెలుగు

1 ద్రౌపది

2 కనకతార

3 తల్లిప్రేమ

4 సుమతి

5 పంతులమ్మ

6 చండిక

7 భక్తకళాతి అరవం

8 క్రిష్ణభక్తి అరవం

9 సింద్‌బాద్ నావికుడు హిందీ

10 భలాయి హిందీ

వివరములకు



సరస్వతీ టాకీసు లిమిటెడ్

విజయువాడ, గుంతకల్లు

Sri Rama Krishna Vijayawada